PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక:76 | 28 ఆదివారం, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## నాలుగు జిల్లాల తలరాత మార్చే

# వెలిగొండ

- భూములు ఇచ్చిన రైతులు త్యాగం మరువలేనిది
- తొలివిడతలో నిర్వాసితులకు 300 కోట్ల పరిహారం
- కృష్ణాజలాలు వస్తాయని ఎవ్వరూ ఊహించలేదు
- గత ప్రభుత్వ పూర్తిచేయకుండానే ప్రారంభోత్సవం
- వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు
- నిర్వాసిత రైతులతె సిఎం చంద్రబాబు భేటీ

02



## సంక్షేమంతో పాటు...

# అభివృద్ధి కూడా ముఖ్యమే



02

**కేవలం సంక్షేమంతో అభివృద్ధిని సాధించలేం**

- రోడ్లు, ఆస్పత్రులు, స్కూళ్లను అభివృద్ధి చేయాలి
- కులాల పేరుతో హాస్టళ్ల ఏర్పాటు సరికాదు
- కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇదే చేస్తున్నాం
- కేవలం బటన్ నొక్కితే వైకాపా గతేమయ్యిందో చూశాం
- అభివృద్ధిపై గ్రామస్థాయిలో జనసేన ఆధ్వర్యంలో చర్చ సాగాలి
- వైకాపా కులరాజకీయాలతో భ్రష్టు పట్టించే యత్నం
- 11 సీట్లు వచ్చినా తిట్ల దండకం ఆపని వైకాపా నేతలు
- జనసేన నిర్మాణ సారధుల కార్యాచరణ సమావేశంలో పవన్

## హైదరాబాద్‌లో డోనాల్డ్ ట్రంప్ అవెన్యూ భారత్‌కు కృతజ్ఞతలు అంటూ ట్రూత్‌తో ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్,జూన్27ప్రజా సీమ :**

భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ పక్కనున్న రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' అని పేరు పెట్టిన నేపథ్యంలో ఆయన స్పందించారు. 'ఈ విధంగా గౌరవం పొందిన అమెరికా తొలి అధ్యక్షుడిని నేను. ధన్యవాదాలు భారత్' అంటూ ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్'లో పోస్టు చేశారు.

మిగతా 2లో...




02

## వచ్చే ఏడాది ఆరంభంలో

# భారత్‌కు ట్రంప్

ధృవీకరించిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో

భారత్ -యూఎస్ బంధం బలోపేతం అంటూ కితాబు



## 30 ఏళ్ల కల పూర్తయ్యిందన్న రైతులు చంద్రబాబుతో భేటీలో రైతులు భావోద్వేగం

**మార్కాపురం,జూన్ 27ప్రజా సీమ :**

రైతులతో సీఎం చంద్రబాబు సమావేశం భావోద్వేగభరిత వాతావరణంలో సాగింది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేలా కృషి చేస్తున్నందుకు ముఖ్యమంత్రికి రైతులు ధన్యవాదాలు తెలిపారు.వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని రైతులు, నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశ మయ్యారు. మార్కాపురం, ఎర్రగొండ పాలెం, గిద్దలూరు నియోజకవర్గాల నుంచి సమావేశానికి రైతులు తరలివచ్చారు. పొలాల మధ్య రైతులు, నిర్వాసితులతో సీఎం సమావేశ మయ్యారు. 30 ఏళ్ల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామంటూ.. రైతులు కన్నీళ్లు పెట్టుకుని భావోద్వేగానికి గురయ్యారు.

## ధైర్యం, పరాక్రమం, ధర్మరక్షణకు

# ప్రతీకగా దివ్య వాహనసేవ

సింహవాహనంపై

యోగనారాయణ స్వరూపంలో

భక్తులను కటాక్షించిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు

రాత్రి ముత్యపు పందిరి వాహనంపై

మరో దివ్య దర్శనం

**ప్రజా సీమ : అప్లాయగుంట.**

అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు యోగనారాయణ స్వామి అలంకారంలో సింహవాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ ఆలయ మాడవీధుల్లో జరిగిన వాహనసేవ భక్తిరసాన్ని పంచింది.

మిగతా 2లో...





# రాజధానిలో రౌడీయిజం చేసే యత్నం

అమరావతితో మీకేం పని వెళ్లారు

వైకాపా నేతల తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత

**అమరావతి,జూన్27ప్రజా సీమ :**

వైసీపీ నేతలకు అమరావతిలో పర్యటించే నైతిక అర్హత లేదని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రైతులను పరామర్శించడానికి వెళ్లారా లేక రాజధానిలో రౌడీయిజం చేయటానికి వెళ్లారా అని ప్రశ్నించారు.

మిగతా 2లో...

# ఆదానీ లంచం కేసులో ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం

కేసు ఉపసహంరణకు నివేదిక ఇవ్వాలని జడ్జి ఆదేశం

**న్యూయార్క్,జూన్27ప్రజా సీమ :**

బిలియనీర్ గౌతమ్ అదానీ పై నమోదైన హై-ప్రొఫైల్ లంచం కేసులో అమెరికా ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అదానీతోపాటు ఇతర నిందితులపై ఉన్న క్రిమినల్ ఆరోపణలను తక్షణమే కొట్టివేసేందుకు ఫెడరల్ జడ్జి నిరాకరించారు. ఈ కేసును ఎందుకు ఉపసంహరించుకోవాలని అనుకుంటున్నారో తెలుపుతూ మరింత స్పష్టమైన, వివరణాత్మకమైన నివేదికను సమర్పించాలని అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్‌ను కోర్టు ఆదేశించింది. బ్రూక్లిన్ లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి నికోలస్ గరాఫిస్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. కేసును ఉపసంహరించుకోవాలంటూ మే 18న జస్టిస్ డిపార్ట్‌మెంట్ దాఖలు చేసిన పిటిషన్ చాలా క్లుప్తంగా, ఎలాంటి బలమైన కారణాలు లేకుండా ఉందంటూ ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కేసును ఎందుకు డ్రాప్ చేయాలనుకుంటున్నారో సరైన ఆధారాలు, కారణాలతో కూడిన నివేదికను జూలై 13 లోగా కోర్టుకు సమర్పించాలని ప్రాసిక్యూటర్లను ఆదేశించారు.

మిగతా 2లో...

# అమరావతికి వైకాపా నేతల రాకతో ఉద్రిక్తత

వారి పర్యటనను అడ్డుకుని తిప్పిపంపిన రైతులు

అమరావతిలో పర్యటించే అధికారం లేదని ఉద్ఘాటన

అప్పడేమో మూడు రాజధానులు..ఇప్పడేమో మావిగన్

వైకాపా నేతలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్

పరస్పర దాడులతో పోలీసుల రంగప్రవేశం

**అమరావతి,జూన్27ప్రజా సీమ :**

అమరావతి ప్రాంతంలో వైసీపీ నేతల పర్యటన ఉద్రిక్తతకు దారితీసింది. శనివారం పెనుమాక సందర్శనకు వచ్చిన వైసీపీ నేతల బృందాన్ని ఉండవల్లి వద్ద రాజధాని రైతులు అడ్డుకున్నారు. వాహనాలు ముందుకు వెళ్లకుండా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'రాజధాని ద్రోహి జగన్, గో బ్యాక్' అంటూ రైతులు నినాదాలు చేశారు. వైసీపీ నేతలు ఏ మొహం పెట్టుకుని రాజధానికి వస్తారని ప్రశ్నించారు.

మిగతా 2లో...

ప్రజాసీమ

# ధైర్యం, పరాక్రమం, ధర్మరక్షణకు ప్రతీకగా దివ్య వాహనసేవ

మొదటిపేజీ తరువాయి









ఉదయం 8 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి గోవింద నామస్మరణల మధ్య స్వామివారిని దర్శించుకుని పులకించిపోయారు. సాయంత్రం 5 గంటలకు స్వామివారు ఊంజల్ మండపానికి వేంచేపు చేయగా, అనంతరం సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు ఊంజల్ సేవ వైభవంగా నిర్వహిం చనున్నారు. సింహవాహన మహిమ దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధర్మాన్ని చాటిచెప్పే స్వామివారు సింహవాహనాన్ని అధిష్ఠిస్తారు. సింహం పరాక్రమం, ధైర్యం, తేజస్సు, నాయకత్వం, విజయస్ఫూర్తికి ప్రతీక. సింహదర్శనం ద్వారా భక్తుల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల, ధర్మనిష్ఠ పెంపొందుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు వివరిస్తున్నాయి. అజ్ఞానాన్ని తొలగించి ధర్మమార్గంలో నడిపించే దైవసందేశాన్ని ఈ సింహవాహనోత్సవం ద్వారా స్వామివారు ప్రసాదిస్తున్నారని విశ్వసిస్తారు. రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనంపై స్వామివారు మరోసారి భక్తులకు దివ్య దర్శనమిచ్చి ఆశీర్వదించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# నాలుగు జిల్లాల తలరాత మార్చే వెలిగొండ

మొదటిపేజీ తరువాయి

**మార్కాపురం,జూన్ 27ప్రజా సీమ :**

నాలుగు జిల్లాల తలరాతలు మార్చే ప్రాజెక్టు వెలిగొండ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు వృథా కావని చంద్రబాబు అన్నారు. మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించిన అనంతరం నిర్వాసితులు, లబ్దిదారులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శనివారం దోర్నాల మండలం గంటావానిపల్లిలో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులు, రైతులతో సీఎం సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. నీళ్లు లేక చాలా మంది ఫ్లోరైడ్ వాటర్ తాగుతున్నారని.. కృష్ణా నదీ జలాలు ఈ ప్రాంతానికి వస్తాయని ఎవరూ ఆలోచన చేసి ఉండరని తెలిపారు. రాయలసీమ, మార్కాపురం ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావాలని ఎన్టీఆర్ ఆలోచన చేశారని గుర్తుచేశారు. 1996 మార్చి 26న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించామని.. రూ. 900 కోట్లు పునరావాసం కోసం కేటాయించామని అన్నారు. రూ. 300 కోట్లు మొదటి విడతలో నిర్వాసితులకు ఇస్తున్నామని చెప్పారు. ఏపీలో చాలా ఇబ్బందులు ఉన్నాయని సీఎం అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు. సుంకేశుల గ్యాప్ పనులను 1998లోనే ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కూడా మాలాగే చేసుంటే పరిస్థితి మరోలా ఉండేది. మార్కాపురం జిల్లాలో పండ్ల తోటలు బాగా రావాలన్నారు. భూములు ఇచ్చిన రైతుల త్యాగం గొప్పది. మీరు ఇచ్చిన భూముల వల్ల నాలుగైదు జిల్లాలు బాగుపడతాయి. వెలిగొండ నీళు వచ్చాక చుట్టుపక్కల భూముల విలువ పెరుగుతుంది. మాది ప్రజా ప్రభుత్వం.. అందరికీ లబ్ది చేకూరుస్తాం. కరవు జిల్లా పరిస్థితులు తెలిసిన కలెక్టర్‌ను నియమించామని సీఎం తెలిపారు. మోసాలు చేయడంలో గొడ్డలి పార్టీ నేతలు దిట్ట. వైకాపా నేతలు కళ్లు ఆర్పకుండానే అబద్దాలు చెబుతున్నారు. ఆ పార్టీ నేతలు ఇప్పుడు వితండవాదం చేస్తున్నారు. వెలిగొండ పేరుతో వైకాపా ప్రభుత్వం అనేక మోసాలు చేసింది. టన్నెల్-2లో బోరు ఇరుక్కు పోయినా ప్రాజెక్టును ప్రారంభించేశారని మండిపడ్డారు. నక్సలిజంపై పోరాటం చేశానని.. క్లైమోర్ బాంబులు పెడితే వేంకటేశ్వరస్వామి తనను కాపాడారన్నారు. గత పాలకులు రూ. 10 లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారని విమర్శించారు. 3,351 వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు రూ. 300 కోట్లు జమ చేశామన్నారు. నిర్వాసితుల త్యాగం వృథా కాదని.. అందరికంటే మెరుగైన జీవితం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుపై ఈ టర్మ్‌లో రూ. 3,900 కోట్ల వ్యయం అవుతోందన్నారు. 2027 నాటికి మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఫేజ్-1, ఫేజ్-2 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇడుపూరు, గోగులదిన్నె, తోకపల్లి తదితర పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు పూర్తి చేశామన్నారు. మార్కాపురానికి ప్రత్యేక జిల్లా ఇచ్చామని.. కలెక్టరేట్ కూడా పునరావాస కాలనీ పక్కనే వస్తుందని తెలిపారు. పునరావాస కాలనీ భవిష్యత్తులో ఆదర్శ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందుతుందని అన్నారు. 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు.. 23 లక్షల మందికి తాగునీరు అందేలా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని సీఎం తెలిపారు. 43.5 టీఎంసీల నీటిని వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. సుంకేసుల, గొట్టిపడియ డ్యామ్‌లకు రూ. 120 కోట్ల పరిపాలనా అనుమతి ఇచ్చామని.. రూ. 98 కోట్లతో సుంకేసుల పనులను ప్రారంభించినట్లు చెప్పారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ఆలస్యమైందని విమర్శించారు. పదేళ్ల ముందే ప్రాజెక్టు పూర్తయి ఉంటే రైతుల జీవితాలు మారిపోయేవన్నారు. గొడ్డలి పార్టీ మోసాలు డిజిటల్ మోసాలుగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు డ్రామాలు, మోసాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. డిజిటల్ అరెస్ట్ మోసాల తరహాలో వైసీపీ మోసాలు అంటూ దుయ్యబట్టారు. 2024లో కేటాయించిన నిధులను గత ప్రభుత్వం సరిగా వినియోగించలేదన్నారు. టన్నెల్-2లో యంత్రం చిక్కుకుపోయినా తొలగించకుండా ప్రారంభోత్సవం చేశారని విమర్శించారు. నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టుల కోసం భూములు ఇచ్చిన రైతులకు నష్టం జరగనివ్వమని.. బాధిత రైతులందరికీ న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# సంక్షేమంతో పాటు... అభివృద్ధి కూడా ముఖ్యమే

మొదటిపేజీ తరువాయి

**అమరావతి,జూన్27ప్రజా సీమ :**

ఒక్క సంక్షేమ పథకాలే కాదు..అభివృద్ధి కూడా ముఖ్యమన్నది జనసేన విదానమని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల విషయంలో జనసేన పార్టీకి ఎలాంటి వ్యతిరేకత లేదని అన్నారు. నిజంగా నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వ సహాయం, ఉచిత పథకాలు అవసరమేనని ఆయన పేర్కొన్నారు. అయితే సంక్షేమం పేరుతో మాత్రమే ప్రభుత్వాన్ని నడపడం సాధ్యం కాదని, ప్రజలు అభివృద్ధిని కూడా కోరుకుంటారని వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్ల అభివృద్ధి కూడా చాలా ముఖ్యమని అన్నారు. దీనిపై గ్రామస్థాయిలోనే చర్చ సాగాలని పార్టీ నేతలకు పవన్ సూచించారు. కేవలం బటన్ నొక్కి నగదు బదిలీలు చేస్తే ప్రజలు ఎప్పటికీ ఓట్లు వేస్తారనే భావన సరికాదని అన్నారు... అలాంటి రాజకీయాలకు నిలువెత్తు ఉదాహరణ గత ప్రభుత్వం అని, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కూడా సమానంగా ఉండాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్ల నిర్మాణం వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పవన్ విమర్శించారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంతసేపు బటన్ నొక్కి డబ్బులు పంపించామని చెప్పడం కంటే, ప్రజలు ప్రయాణించే రోడ్లు ఎవరు వేశారు? దశాబ్దాలుగా నిర్మించని రహదారులు ఇప్పుడు ఎలా నిర్మితమయ్యాయి? అనే విషయాలను కూడా చూడాలని పవన్ కల్యాణ్ అన్నారు.. ప్రజలకు సంక్షేమం ఎంత అవసరమో, నాణ్యమైన రహదారులు, ఆసుపత్రులు, ఇతర మౌలిక వసతులు కూడా అంతే అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు తమ బాధ్యతగా అభివృద్ధిపై దృష్టి పెట్టకపోతే, ఎన్ని ఉచిత పథకాలు అమలు చేసినా ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందరని పేర్కొన్నారు. వైకాపా నేతలు ఎప్పుడూ విధానాలపై మాట్లాడరని.. తిట్ల దండకం అందుకుంటారని జనసేన అధినేత, అన్నారు. గతంలో కాకినాడకు చెందిన వైకాపా నేత ఎంత దారుణంగా దూషించారో అంతా చూశారన్నారు. 11 సీట్లు వచ్చిన తర్వాత కూడా వైకాపా నేతలు ఏమాత్రం తగ్గకుండా మాట్లాడుతున్నారని అన్నారు. జనసేన నేత పంతం నానాజీ మాట్లాడిన మాటలు తాను విన్నానన్న పవన్.. అలాంటి వాటిని ప్రోత్సహించ నని చెప్పారు. కుల రాజకీయాలను ఎప్పటికీ ప్రోత్సహించనని, దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల పేరిట వేర్వేరు హాస్టళ్లు ఉండకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. పిల్లలందరికీ ఒకటే హాస్టల్ ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. వైకాపా నేతలు ఎప్పుడూ విధానాలపై మాట్లాడరని.. తిట్ల దండకం అందుకుంటారని జనసేన అధినేత, అన్నారు. గతంలో కాకినాడకు చెందిన వైకాపా నేత ఎంత దారుణంగా దూషించారో అంతా చూశారన్నారు. 11 సీట్లు వచ్చిన తర్వాత కూడా వైకాపా నేతలు ఏమాత్రం తగ్గకుండా మాట్లాడుతున్నారని అన్నారు. జనసేన నేత పంతం నానాజీ మాట్లాడిన మాటలు తాను విన్నానన్న పవన్.. అలాంటి వాటిని ప్రోత్సహించ నని చెప్పారు. కుల రాజకీయాలను ఎప్పటికీ ప్రోత్సహించనని, దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల పేరిట వేర్వేరు హాస్టళ్లు ఉండకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. పిల్లలందరికీ ఒకటే హాస్టల్ ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. కులాలతో రాజకీయాలు చేయను, చేయబోనని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన వారి వివరాలు ఎప్పటికప్పుడు సేకరిస్తా. సమాచారాన్ని పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత. కమిటీల ఎంపికపై కొందరు విమర్శలు చేస్తున్నారు.. అది సరికాదు. ఎన్ని ఏళ్లుగా కష్టపడుతున్నారనే దాన్ని బేరీజు వేసుకున్నాం. కమిటలో ఉన్న వారికి విధివిధానాలు అందిస్తాం. సేకరించిన సమాచారాన్ని నా దృష్టికి తేవాలి.

# అమరావతికి వైకాపా నేతల రాకతో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగానే గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయకులతో ఆ పార్టీ.. రాజధాని పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసిందని విమర్శించారు. ఈ కమిటీ శనివారం రాజధాని ప్రాంతంలోని పెనుమాక పర్యటనకు రావడంతో రైతులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అమరావతి జేఏసీ ఆధ్వర్యంలో ఉండవల్లి, పెనుమాక ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వైకాపా నేతలు ప్రకాశం బ్యారేజీ నుంచి ఉండవల్లి వద్దకు రాగానే రైతులంతా వెళ్లి అడ్డుగా నిల్చున్నారు. పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్ తదితరులపై రైతుల తిరుగుబడ్డారు. మూడు రాజధానుల పేరుతో ఐదేళ్ల పాటు కాలయాపన చేసి, అమరావతిని విధ్వంసం చేసిన వైకాపా నేతలకు రాజధాని గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు .. అధికారం పోయాక మావిగన్ అని గందరగోళం చేసే చర్యలు మానుకోవాలని హితవు పలికారు. రాజధానిగా అమరావతిని అంగీకరించిన తర్వాత మాత్రమే ఇక్కడ అడుగు పెట్టాలని స్పష్టం చేశారు. రైతులను తోసుకుంటూ వైకాపా నేతలు ముందుకువెళ్లేందుకు ప్రయత్నించగా.. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఓ దశలో రాళ్లు విసురుకున్నారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దారు. రైతులను, వైకాపా నేతలను చెరో వైపునకు పంపించారు. రైతులు వైకాపా నేతల వెంటపడటంతో పోలీసులు వారిని నిలువరించారు. వైకాపా నేతలు వెళ్లిపోవాలని.. లేకపోతే ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందని చెప్పి అక్కడి నుంచి పంపించి వేశారు. రాళ్ల దాడిలో ఓ కానిస్టేబుల్ గాయాలైనట్లు సమాచారం. అమరావతిని రాజధానిగా అంగీకరించిన తర్వాతే పర్యటించాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. రైతులను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రాజధాని రైతులు, వైసీపీ శ్రేణుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం ఇరువర్గాల మధ్య రాళ్ల దాడులు జరిగాయి. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ గాయపడగా, ఆయనను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పోలీసులు భారీగా మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ సందర్భంగా రాజధాని రైతులు మాట్లాడారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమపై వైసీపీ శ్రేణులే కోడిగుడ్లతో దాడి చేశాయని ఆరోపించారు. అలాగే వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉండవల్లి సెంటర్‌తో పాటు పెనుమాక, కృష్ణాయపాలెం ప్రాంతాల్లో కూడా రైతులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. అమరావతి రాజధాని అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని రైతన్నలు స్పష్టం చేశారు. మరోవైపు, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉన్నప్పటికీ, అమరావతి ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది

మొదటిపేజీ తరువాయి

# రాజధానిలో రౌడీయిజం చేసే యత్నం

వైసీపీ నేతలను రాజధాని రైతులు అడ్డుకోవడంపై హోం మంత్రి అనిత స్పందించారు. 'మీరు వెళ్తే సమస్య వస్తుందని పోలీసులు ముందే చెప్పారు. మీరు వెళ్లిన పెనుమాకలో 90శాతం రైతులు రాజధానికి భూములు ఇచ్చినవారే. రైతులపై రౌడీయిజం చేయడానికి గూండాలని వెంటబెట్టుకుని వెళ్లారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులే తప్పు చేసినట్టు ఇప్పుడు వైసీపీ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ నేతల వెంట వెళ్లినవారిలో ఎంతమంది రౌడీషీటర్‌లు ఉన్నారో డిపా÷-టం÷-మెంట్ దగ్గర మొత్తం సమాచారం ఉందన్నారు. వైసీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తామన్నారు. అమరావతి ప్రజల కలల రాజధాని ఈరోజు శరవేగంగా ముందుకు వెళుతోందని అన్నారు. 2027 నాటికి అమరావతి పూర్తి కావాలని అందరం అహర్నిశలూ కష్టపడుతున్నామని హోం మంత్రి వెల్లడించారు. ఆనాడు అమరావతి రాజధాని అని ఒప్పుకొని తర్వాత మూడు రాజధానుల డ్రామాలాడారని విమర్శించారు. మరలా ఇప్పుడు మావిగాన్ అంటూ ఏ ముఖం పెట్టుకొని రాజధానిలో పర్యటిస్తారని ప్రశ్నించారు. అమరావతి పూర్తయితే తమకి మనుగడ కూడా ఉండదని వైసీపీ ఈ డ్రామాలు చేస్తోందని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ అమరావతి రైతులపై రౌడీ మూకలతో చేసిన దాడే అని అన్నారు. జరిగిన ఘటనపై అధికారులను అడిగి సమాచారం తెలుసుకున్నట్లు తెలిపారు. అమరావతి రైతులు కడుపు మంటతో ఉన్నారన్నారు. అమరావతి రైతులకు అండగా ఉన్నందుకు గతంలో చంద్రబాబుపై భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ దాడులు చేశారని.. కానీ మేము అలాంటి వాటిని ప్రోత్సహించడం లేదని అనిత అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటుందని.. విచారణ కూడా చేస్తామన్నారు. వైసీపీ నేతలను అడ్డుకుంది అమరావతి రైతులేనని.. టీడీపీ కార్యకర్తలు కాదని స్పష్టం చేశారు. ఆనాడు టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన రౌడీలు, గూండాలు నేడు రాజధాని రైతులపై దాడికి వచ్చారన్నారు. వారందరి విజువల్స్ కూడా ఉన్నాయని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌కు ట్రంప్

**వాషింగ్టన్,జూన్27ప్రజా సీమ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రుబియో వెల్లడించారు. ట్రంప్ భారత్ పర్యటన కోసం ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని, ఈ ఏడాది చివర్లో తాను భారత్‌కు వచ్చి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షిస్తానని తెలిపారు. భారత్-అమెరికా మధ్య సంబంధాలు అద్భుతమంటూ కొనియాడారు. అధ్యక్షుడి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ఖరారు చేయడానికి ఈ ఏడాది ముగిసేలోపే తాను భారత్‌కు వెళ్తానని పేర్కొన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రంప్ మొదటి భారత పర్యటన ఇదే కానుంది. అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అని.. ప్రధాని నరేంద్ర మోదీ- ట్రంప్ మధ్య మంచి అనుబంధం ఉందని మార్కో రూబియో తెలిపారు. దౌత్యపరంగా వారి బంధం చాలా ఉపయోగకరమన్నారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో వాణిజ్య ఒప్పందం గురించి మోదీ-ట్రంప్ చర్చించారని రూబియో వెల్లడించారు. ఇరుదేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. ఇంధన సరఫరాను పెంచడానికి భారత్-అమెరికా కలిసికట్టుగా పనిచేస్తున్నాయన్నారు. చమురు శుద్ధి చేయగల సామర్థ్యం ఉన్న కొన్ని దేశాలలో భారత్ కూడా ఒకటని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై రూబియో ప్రశంసలు కురిపించారు. తాను ఆయనకు అభిమానినని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# హైదరాబాద్‌లో డోనాల్డ్ ట్రంప్ అవెన్యూ

అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న హైదరాబాద్‌లో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ పక్కన ఉన్న రోడ్డుకు 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేశారు. ఆ ప్రత్యేక ఫలకాన్ని అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో కలిసి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆవిష్కరించారు. మెరికాకు చెందిన కీలక టెక్ కంపెనీలు అయిన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్‌లు ఈ రోడ్డుకు దగ్గర్లోనే ఉన్నాయి. ఈ పేరు మార్పును తెలంగాణ ప్రభుత్వం భారత్-అమెరికా సంబంధాలకు గుర్తింపుగా, అలాగే హైదరాబాద్ అంతర్జాతీయ సాంకేతిక కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో తీసుకున్న ప్రతీకాత్మక నిర్ణయంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ ధన్యవాదాలు తెలియజేశారు.

మొదటిపేజీ తరువాయి

# ఆదానీ లంచం కేసులో ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం

భారత్‌లో సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఆమోదం కోసం ప్రభుత్వ అధికారులకు వందల మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వడానికి ప్రయత్నించారని, అలాగే అమెరికా ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించారని గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీపై 2024లో అమెరికాలో కేసు నమోదైంది. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ మొదటి నుంచీ తీవ్రంగా ఖండిస్తూ వస్తోంది. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ కేసుపై మరింత సమయం, వనరులను కేటాయించలేమని పేర్కొంటూ కేసును పూర్తిగా ఉపసంహరించుకోవాలని జస్టిస్ డిపార్ట్‌మెంట్ భావించింది. జూన్ 24న అదానీ తరపు న్యాయవాదులు కూడా ఈ కేసు అమెరికా అధికార పరిధిలోకి రాదని, లంచం ఇచ్చినట్లు నిరూపించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ కేసును అధికారికంగా కొట్టివేయాలని కోర్టును కోరారు.

ప్రజాసీమ

# అంగరంగ వైభవంగా ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

## - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా- పెద్దఎత్తున తరలివచ్చిన కూటమి నేతలు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,చిత్తూరు బస్టాండ్,బహుదా కాలువపై ఏర్పాటు చేసిన మరాఠీల ఆరాధ్య దైవం ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ మహోత్సవం శనివారం పండుగ వాతావరణంలో జరిగింది.స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకకు ఎమ్మెల్యేతోపాటు మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్,టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డి, జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి, బిజెపి జిల్లా అధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, ఏఎంసీ చైర్మన్ జంగాల శివరాం రాయల్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,టిడిపి సీనియర్ నేత ఆర్.జె.వెంకటేష్, రాటకొండ మధుబాబు,గంగారపు నవీన్ చౌదరి,గంగారపు రామ్మూర్తి నాయుడు,మార్పురి నాగార్జున బాబు, భగవాన్, వరదారెడ్డి నారద రెడ్డి,బండి ఆనంద్, పిల్లస్వామి నాయక్,బహుజన సేన అధ్యక్షులు శ్రీచందు,ఎస్.ఎల్.వి రఘు,రామిశెట్టి నీలకంఠ,రామిశెట్టి కృష్ణ (కమలామ్రి),కామకోటి ప్రసాద రావు కూటమి నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యంలో ప్రజారంజక పాలన అందించిన గొప్ప చక్రవర్తి శివాజీ అని,అష్ట ప్రధానులు అనే మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు పాలనను చేరువ చేశారన్నారు.ఆయన పాలన నేటి పాలకులకు ఆదర్శమని కొనియాడారు.మదనపల్లిలో మరాఠీ కుటుంబాలు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తు న్నారని, వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ హైందవ స్వరాజ్య స్థాపకుడు,అష్టాదల భారత సైనిక వ్యవస్థాపకుడు, లౌకికాలోకుడు, గొరిల్లా యుద్ధ ప్రతిపాదకుడు, భారత నావికాదళ సృష్టికర్త,తన రాజ్యం కోసం కాకుండా దేశం కోసం పోరాడిన రాజు,దయగల చక్రవర్తి, భవాని మాత వరప్రసాదినిగా శివాజీ ప్రసిద్ధి గాంచా రన్నారు. అటువంటి మహనీయుడు విగ్రహాన్ని మదన పల్లిలో ఏర్పాటు చేసుకోవడం చారిత్రాత్మక అధ్యాయ మన్నారు. అనంతరం మరాఠ సంఘం నాయకులు మాట్లా డుతూ మరాఠీ కులస్తులు,పట్టణ ప్రజలు, ప్రజా ప్రతి నిధుల సహాయ,సహకారాలతో ఛత్రపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే, కూటమి ప్రముఖుల సమక్షంలో ఈ బృహత్తర కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. అనంతరం టౌన్ హాల్ నందు ప్రజలకు పెద్ద ఎత్తున అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.

# భాకరాపేటలో నూతన ఏటి గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**సిద్ధవటం (ప్రజా సీమ ప్రతినిధి)**



సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచా యతీ భాకరాపేట గ్రామ సమీపాన నూతనంగా ఏటి గంగమ్మ, తల్లి పోతురాజుల విగ్రహ ప్రతిష్ట శుక్ర వారం, శనివారం, అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా వేద పండితులు సురేష్ బాబు మాట్లా డుతూ నూతన అమ్మవారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గణపతి పూజ పుణ్యాహవాచనం, పూర్ణాహుతి చండీ హోమం మంగళ హారతి వంటి విశేష పూజలు నిర్వహిం చామని అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, వ్యాపార , విద్య, ఉద్యోగ, అవకాశాల్లో అమ్మవారు అనుగ్రహం తప్పకుండా వారి కుటుంబాలకు అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు అనంతరం వచ్చిన భక్తులు అమ్మవారికి కాయా కర్పూరం సమర్పించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# శ్రీ శ్రీ శ్రీ మందగిరి శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు

## ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ

**సిద్ధవటం (ప్రజా సీమ ప్రతినిధి)**




కడప- చెన్నై జాతీయ రహదారి కనుములో పల్లె సమీపాన వెలసిన శ్రీశ్రీశ్రీ మందగిరి శనీశ్వరుని ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి కనుము లో పల్లి,గ్రామ సమీపాన వెలసిన శ్రీ శ్రీ శ్రీ మందగిరి శనీశ్వర స్వామి ఆలయానికి శనీశ్వర స్వామి శనివారం శని త్రయోదశి కావడంతో భక్తులు కడప, ప్రొద్దుటూరు, కమలాపురం రాజంపేట, బద్వేలు, సిద్ధవటం మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధవటం సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ శనేశ్వర స్వామికి,శని త్రయోదశి సందర్భంగా శనీశ్వరుని స్వామి మూల విరాట్ విగ్రహానికి తైలాభిషేకం, వంటి విశేషమైన పూజలు నిర్వహించామని భక్తులు తమ శని గ్రహ దోష నివారణ కొరకై పూజలు నిర్వహించారని తెలిపారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు తిరుమలయ్య పాల్గొన్నారు

# జిల్లాలో నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## డీఎంహెచ్ఓ ఇన్‌చార్జి డాక్టర్ రవిబాబు

**కడప, జూన్ 27(ప్రజా సీమ):**



జిల్లాలో ఆదివారం జూన్ 28(నేడు) నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఇన్‌చార్జి అధికారి డాక్టర్ రవిబాబు పిలుపునిచ్చారు. శనివారం తన ఛాంబర్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పుట్టినప్పటి నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న 2,37,527 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రైల్వే స్టేషన్లు, బస్‌స్టాండ్లు, హైరిస్క్ ప్రాంతాల్లో ప్రత్యేక పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామని, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, వ్యాక్సినేటర్లకు శిక్షణ ఇచ్చి అవసరమైన సామగ్రిని అందజేశామని తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచే పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి ఇన్‌చార్జి డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో చుక్కలు వేసిన తర్వాత ఆధార్ లేదా ఏ బి హెచ్ ఎ ఐ డి ద్వారా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని, అందువల్ల తల్లిదండ్రులు పిల్లల ఆధార్ కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. గతంలో పోలియో చుక్కలు వేయించిన పిల్లలకు కూడా ఈసారి మళ్లీ చుక్కలు వేయించడం అవసరమని తెలిపారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో పోలియో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొంటూ, పోలియో నిర్మూలనకు మీడియా ప్రతినిధులు, ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీపీఎంఓ మహమ్మద్ తహర్, డాక్టర్ ఆరిఫుల్లా, డీఈఎంఓ భారతి, రమేష్‌రెడ్డి, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నేతలు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

## - నిస్సార్ అహ్మద్,డాక్టర్ తిప్పారెడ్డిలపై వారి వ్యాఖ్యలు సబబు కాదు - వైఎస్ఆర్సిపి నాయకుల ఆరోపణలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**



ఎమ్మెల్యే కుమారుడిపై గంజాయికేసు వుందని తాము ఎక్కడ చెప్పలేదని వైకాపా నేతలు వెల్లడించారు.శనివారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అ పార్టీ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకులే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,పార్టీ ఇంచార్జి నిసార్ అహమ్మదుపైన స్థాయి మరచి విమర్శించారన్నారు.ఇందులో భాగంగా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,వెలుగు చంద్ర,సాయి శేఖర్ రెడ్డి,ప్రసాద్ బాబులు మాట్లాడుతూ మదనపల్లె నియోజక వర్గంలో అత్యంత ప్రజాదరణ పొందిన,మాజీ శాసనసభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిని,పార్టీ నియోజకవర్గం ఇంచార్జి నిసార్ అహమ్మదును స్థాయిలేని వ్యక్తులు విమర్శించడం శోచనీయన్నారు.వైసీపీ నాయకులెవరూ ఎమ్మెల్యే కుమా రుడు గంజాయి కేసులో ప్రమేయం ఉందని ఎక్కడా చెప్పలేదన్నారు.కేవలం ఒక ముఖ్య నేత కుమారుడు ఉన్నారని మాత్రమే అన్నారని,అందుకు మీ నాయకులు ఎందుకు భుజాలు తడుము కుంటున్నారని తెలుగుదేశం వారిని ప్రశ్నించారు. రాష్ట్రంలో గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, అందుకు నిదర్శనంగా పత్రాలు చూపించి విమర్శించారు. టిడిపి నేతలు వ్యాఖ్యలు వాస్తవ దూరమని ఖండించారు. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే వ్యవస్థను గాడి తప్పించిందని,రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాల రవాణా,నేరాల సంఖ్య పెరిగిన విషయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.మదనపల్లెలో దేశాయ్ అనేది ఒక బ్రాండ్ అని అది అర్థం చేసుకోలేక అవాకులు, చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు.తెలుగుదేశం పార్టీ నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గత ఏడాది కాలంలో రాష్ట్రంలో నమోదైన డ్రగ్స్ కేసులు,గంజాయి స్వాధీనాలు, నేరాల వివరాలను ప్రజలకు వెల్లడించాలని సవాల్ విసిరారు.కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం పాత విషయాలను వక్రీకరించి ప్రచారం చేయడం బాధ్యతాయుతమైన రాజకీ యాలకు తగదన్నారు.ఈ కార్యక్రమంలో సురేంద్ర,మస్తాన్ రెడ్డి,పాల్ చంద్ర శేఖర్,కోటూరు ఈశ్వర్,మాజీ సర్పంచులు మహేష్ బాబు,కోటవారిపల్లి రాజా,శరత్ రెడ్డి,తట్టి నాగరాజ రెడ్డి,వలసపల్లి నాగరాజ రెడ్డి,బయ్యారెడ్డి,ఆనంద రెడ్డి,నాయకులు ఎన్.నవాజ్,శంకర్ నాయక్,మొహియుద్దీన్ ఖాన్,నాగమణి,చరణ్ అమ్మాజాన్ గుడిటి చరణ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను ప్రారంభించిన డీఈవో ప్రసాద్ రావు

**తిరుపతి (ప్రజా సీమ)**

తిరుపతిలోని అన్నమయ్య సర్కిల్ రైతు బజార్ లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ప్రారంభించడం జరిగింది. ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియాగదారులకు అందించడం కోసం రైతు బజార్ లో ఈ స్టాల్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఈ స్టాల్ వల్ల ప్రతి ఒక్కరికి ప్రకృతి వ్యవసాయ పద్దతి లో పండించిన ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, అదేవిధంగా ప్రకృతిలో పండించినటువంటి ఉత్పత్తులను తీసుకోవడం వల్ల మనవ జీవన ప్రమాణాలు పెరిగి ఆరోగ్యకరంగా ఉంటామని ప్రసాద్ రావు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు ఏ.మేనేజర్ షణ్ముఖం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించినటువంటి రైతులకు ఈ రైతు బజార్ లో స్టాల్ ఏర్పాటు చెయ్యడం వల్ల అమ్ము కోవడానికి మార్కెటింగ్ అనేది సులభతరం అవుతుందని, అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కావాలి అనుకున్నవారికి ఈ రైతు బజార్లో స్టాల్ ఏర్పాటు చెయ్యడం వల్ల కొనుగోలు దారులకు ఆకుకూరలు, కూరగాయలు పండ్లు , చిరుధాన్యాలు, పప్పు దిను సులు, నూనెలు మొదలగు అన్ని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఈ స్టాల్ లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించినటువంటి రైతుల దగ్గర నుంచి నేరుగా ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతు బజార్లో అగ్రికెటర్ ద్వారా అందుబాటులో ఉంచడం జరుగుతునదాని వివరించారు. మార్కెటింగ్ ఏ డి ఏ సురేంద్ర మాట్లాడుతూ ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆహారం తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. రైతు బజార్ లో డిజి రైతు బజార్ ను డీఈవో ప్రసాద్ రావు విజిట్ చెయ్యడం జరిగింది. రైతు బజారు లో డిజి ఆన్లైన్ వాట్సాప్ మరియు కాల్ లో ఆర్డర్ చేసుకోవడం వల్ల రైతు బజార్ ధరలకే నేరుగా రైతుల నుంచి తాజా కూరగాయలు, పండ్లు మీ ఇంటి వద్దకే డెలివరీ పొందవచ్చు అని ఏ డి ఏ మార్కెటింగ్ సురేంద్ర వివరించారు. రైతుబజార్ నుంచి తక్కువ ధరలకే తాజా కూరగాయలు, పండ్లు వినియోగదారులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచి సరఫరా చేసి సులభతరమైన ఆన్లైన్ ఆర్డర్ మరియు డోర్ డెలివరీ సేవలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ కూడా ఈ రైతు డీజీ రైతు బజార్ సేవలను ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది.



# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**సిద్ధవటం (ప్రజా సీమ ప్రతినిధి)**



సిద్ధవటం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ పేరయ్యగారి పల్లి గ్రామంలో శనివారం సాయంత్రం గ్రామస్తులకు గ్రామ సభ లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దవటం ఎస్.ఐ పి.హారిక మాట్లాడుతూ సైబర్ నేరాలు ఆన్‌లైన్ మోసాలు, బ్యాంక్ ఫ్రాడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు. సామాజిక అంశాలు చీటింగ్, ఫ్యాక్షన్, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలు వివరించారు. మహిళా రక్షణ: 'శక్తి' యాప్ వంటి సాంకేతికతను ఉపయోగించడం మరియు మహిళలకు రక్షణ కల్పించే వివరాలు తెలిపారు.చట్టపరమైన అవగాహన: గ్రామస్తులలో చట్టంపై, గ్రామాల్లో ప్రశాంతతను కాపాడటంపై అవగాహన కల్పించడం జరిగింది తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ప్రజాసీమ

# అవికే నాయక్ తండా పంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## - రూ.45 లక్షల వ్యయంతో నూతన రహదారి నిర్మాణం- మాజీ సర్పంచ్ నటరాజ్ నాయక్ వెల్లడి





**మదనపల్లె (ప్రజా సీమ) :**

తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,అవికే నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.మాజీ సర్పంచ్ నటరాజ్ నాయక్ ప్రత్యేక చొరవతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు కేటాయించ బడుతున్నాయి. అవికే నాయక్ తండా పంచాయతీ పరిధిలోని చిగురుమాను తండా,షేకే నాయక్ తండా,అవికే నాయక్ తండా మరియు దేనే నాయక్ తండా గ్రామాలకు అనుసంధానిస్తూ సుమారు రూ.45 లక్షల అంచనా వ్యయంతో 1100 మీటర్ల పొడవైన నూతన రహదారి నిర్మాణ పనులను చేపట్టారు.ఈ పనులను సర్పంచ్ నటరాజ్ నాయక్ భూమిపూజ చేసి దగ్గరుండి పనులను పర్యవేక్షి స్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ షాబాద్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనిల్ కుమార్ సాంకేతిక సలహాలు అందిస్తూ పనులు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా చూస్తున్నారు.దశాబ్దాలుగా రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న 4 తండాల ప్రజలకు ఈ రోడ్డు నిర్మాణంతో పెద్ద ఉపశమనం లభించనుంది.ఈ సందర్భంగా నటరాజ్ నాయక్ మాట్లాడుతూ కూటమి పాలనలో గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు మహర్దశ ఏర్పడిందన్నారు.పంచాయతీరాజ్,15వ ఆర్థిక సంఘం నిధులతో అవికే నాయక్ తండా పంచాయతీ అభివృద్ధికి చేస్తూ రూపు రేఖలు మారుస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువమంత్రి నారా లోకేష్ బాబు స్ఫూర్తితో తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశానుసారం పంచాయతీ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్నా మన్నారు. భవిష్యత్తులోను పంచాయతీ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టం చేశారు.దశాబ్దాల కల నెరవేర్చిన మాజీ సర్పంచ్ నటరాజ్ నాయక్ కి పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## కడప తాలూకా సీఐ నరసింహరాజుకు బదిలీ..

### అనంతపురం వీఆర్‌కు అటాచ్

**కడప, జూన్ 28 (ప్రజా సీమ):**




కడప తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) నరసింహ రాజును పరిపాలనా కారణాల దృష్ట్యా అనంతపురం వీఆర్‌కు అటాచ్ చేస్తూ పోలీసు శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే కడప తాలూకా సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆయనను అనూహ్యంగా బదిలీ చేయడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఆయన విధి నిర్వహణలో ఉండగా తలకు తీవ్ర గాయమై చికిత్స పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆయనను పరామర్శించారు. అనంతరం పరిపాలనా కారణాలతో ఆయనను కడప తాలూకా నుంచి బదిలీ చేసినట్లు సమాచారం. కాగా, నరసింహరాజుకు ముందు కడప తాలూకా సీఐగా పనిచేసిన రెడ్డప్ప కూడా కొద్ది నెలలే ఆ బాధ్యతల్లో కొనసాగి అనంతరం బదిలీ అయ్యారు. వరుసగా తక్కువ వ్యవధిలోనే కడప తాలూకా సీఐలు బదిలీ అవుతుండటం పోలీసు వర్గాలతో పాటు స్థానికంగా కూడా చర్చకు దారితీస్తోంది. అయితే ఈ బదిలీ పూర్తిగా పరిపాలనా కారణాలతోనే జరిగిందని పోలీసు శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

## కడప సిటీ ఫారెస్ట్ నర్సరీ ప్రారంభం.. ప్రజలకు ఉచితంగా వివిధ రకాల మొక్కలు కడప డీఎఫ్‌వో వినీత్ కుమార్

**కడప, జూన్ 27 (ప్రజా సీమ):**

కడప నగర ప్రజల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు అటవీ శాఖ మరో ముందడుగు వేసింది. శనివారం కడప జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్‌వో) వినీత్ కుమార్, ఐఎఫ్ఎస్ ఆధ్వర్యంలో "కడప సిటీ ఫారెస్ట్ నర్సరీ", "వన సుధ" తాగునీటి సౌకర్యం, నూతనంగా నిర్మించిన విశ్రాంతి గదులు (రెస్ట్‌రూమ్స్), పునరుద్ధ రించిన అతిథి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతీ నగర్‌లోని జిల్లా అటవీ శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన "కడప సిటీ ఫారెస్ట్ నర్సరీ" ద్వారా ప్రజలకు వివిధ రకాల మొక్కలు అందుబాటులో ఉంచామని తెలిపారు. టేకు, సీతాఫలం, నేరేడు, ఉసిరి, జామ, వేప, కానుగ, ఎర్రచందనం, తాండ్ర, మారేడు, వెదురు వంటి మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అలాగే సీతా అశోక వంటి అరుదైన జాతుల మొక్కలు కూడా అందుబాటులో ఉన్నాయని, కొన్ని ప్రత్యేక రకాల మొక్కలను తక్కువ ధరకు అందజేస్తామని, భవిష్యత్తులో మరిన్ని అరుదైన జాతుల మొక్కలను కూడా నర్సరీలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. కడప జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించడంలో భాగస్వాములు కావాలని జిల్లా అటవీ శాఖ అధికారి వినీత్ కుమార్ పిలుపునిచ్చారు.




## రాజంపేట పార్లమెంట్ జనసేన కమిటీలో ప్రసాద్ కి చోటు

**పుల్లంపేట,(ప్రజా సీమ):**



రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ నిర్మాణ సాధువుల సమాచార సేకరణ కమిటీలో పుల్లంపేట మండల జనసేన నాయకులు వర్ధన్న గారి ప్రసాద్ కు చోటు లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, ఉమ్మడి కడప జిల్లాలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేశామని, అలాగే జనసేన ని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీలో సభ్యునిగా శక్తి వంచన లేకుండా జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, జనసేన అభివృద్ధికి గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడూ పని చేస్తానని, తన మీద నమ్మకం ఉంచి తనకు అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధినేతకు, ఇతర నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలియజేశారు.

## మిట్స్ వర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటరావుకి డాక్టరేట్

### - అభినందించిన ఛాన్సలర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి



**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లి సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని డిపా ర్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ (ఎం.బి.ఏ) విభా గంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న వెంకటరావ్ వల్లూరికు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రాజమండ్రిలోని ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా లభించినట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఎ కంపరేటివ్ స్టడీ ఆన్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ ఆఫ్ డిస్ట్రిక్ట్ సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్స్ విత్ రిఫరెన్స్ టు సెలెక్ట్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల చెడు రుణాల (ఎన్.పి.ఏలు) పోలిక అధ్యయనం) అనే అంశంపై శ్రీ యర్రమిల్లి నారాయణమూర్తి కళాశాల,నరసాపూర్ డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం నందు ప్రొఫెసరుగా పనిచేస్తున్న డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించిన పరిశోధనకుగాను ఈ పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పీహెచ్‌డీ పట్టా పొందిన వెంకట రావ్ వల్లూరిను మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,డీన్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ డాక్టర్ భాను శ్రీరెడ్డి మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## కడప రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం ముగ్గురు యువకుల దుర్మరణం

**కడప/చెన్నూరు జూన్ 28(ప్రజాసీమ):**







తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయలు దేరిన ముగ్గురు యువకుల ప్రయాణం అర్ధాంతరంగా ముగిసింది. శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో కడప రింగ్‌రోడ్డులోని పాలెంపల్లి క్రాస్ వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రమాద తీవ్రతకు తిరుపతి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న షిఫ్ట్ కారులో ప్రయాణిస్తున్న తిరుపతి జీవకోన ప్రాంతానికి చెందిన హర్షవర్ధన్ (27), కిషోర్ (28), సుధీర్ కుమార్ రెడ్డి (24) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో కారులో ప్రయాణిస్తున్న వారికి ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచు కోవడంతో ప్రాణాపాయం తప్పినప్పటికీ, వారిలో ముగ్గురికి గాయాలైనట్లు సమాచారం. క్షతగాత్రులను స్థానికులు, పోలీసులు వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఒక క్షణంలో జరిగిన ఈ ప్రమాదం మూడు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపగా, యువకుల మృతితో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు ప్రతి ఒక్కరినీ కలచివేశాయి. సమాచారం అందుకున్న వెంటనే ట్రాఫిక్ పోలీసులు, చెన్నూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేప ట్టారు. ప్రమాదానికి గురైన వాహనాలను రహదారి నుంచి తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధ రించారు. శని వారం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై చెన్నూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి అధిక వేగమే కారణమా? లేక సాంకేతిక లోపం లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. ఘటనాస్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించడంతో పాటు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను కూడా నమోదు చేస్తున్నారు. ఈ ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## డెంగ్యూ నివారణ మాసోత్సవ బ్యానర్ ఆవిష్కరణ

**తిరుపతి(ప్రజా సీమ)**

జూలై నెల డెంగ్యూ నివారణ మాసోత్సవంగా నిర్ధారించిన నేపథ్యంలో శనివారం తిరుపతి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్ మరియు డిప్యూటీ డైరెక్టర్ రామనాథం, డీఎంహెచ్వో కార్యాలయము నందు డెంగ్యూ నివారణ మాసోత్సవ బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నిర్మూలన కొరకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది జూలై 1 వ తారీకు నుండి 31 వ తారీకు వరకు డెంగ్యూ నివారణ మాసోత్సవ కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రజలందరికీ డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కల్పించి వ్యాధి బారిన పడకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జి. కె .రూప్ కుమార్ ,జిల్లా ప్రోగ్రాం అధికారులు ,జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## తిరుమల క్యూలైన్లలో పారుతున్న డ్రైనేజీ మురికి నీరు

### భక్తుల ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని సిపిఎం విజ్ఞప్తి

**తిరుమల(ప్రజా సీమ)**

కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే లక్షలాది మంది భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో మరియు పారిశుధ్యాన్ని నిర్వహించడంలో వైఫల్యాలు కనిపిస్తున్నాయి. తాజాగా తిరుమల క్యూలైన్ల పరిసరాల్లో డ్రైనేజీ మురికి నీరు నిలిచిపోవడం, భక్తులు నడిచే మార్గంలో ప్రవహిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్యకు సంబంధించిన దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.శ్రీవారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే భక్తులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, మహిళలు మరియు వృద్ధులు ఈ మురికి నీటి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పవిత్రమైన తిరుమల క్షేత్రంలో భక్తులు క్యూలైన్లలో నిల్చున్న చోటే డ్రైనేజీ నీరు లీక్ అయి ప్రవహిస్తూ ఉండటం వల్ల తీవ్రమైన దుర్వాసన వస్తోంది. అంతేకాకుండా, ఇది భక్తుల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది.సాధారణంగా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో, క్యూలైన్లలో చెప్పులు లేకుండా నడుస్తుంటారు. అటువంటి మార్గంలో ఇలా మురికి నీరు పారడం వల్ల భక్తుల సెంటిమెంట్ దెబ్బతినడమే కాకుండా, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది.కావున, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు మరియు పారిశుధ్య విభాగం వెంటనే స్పందించి, క్యూలైన్లలో ఉన్న ఈ డ్రైనేజీ లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నాము. యుద్ధప్రాతిపదికన సదరు ప్రాంతాన్ని శు భ్రం చేయించి, భక్తుల ఆరోగ్యానికి మరియు పవిత్రతకు భంగం కలగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని మీడియా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాము.అభినందనలతో వందవాసి నాగరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి



## రాష్ట్ర డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ

**మదనపల్లె (ప్రజా సీమ) :**

చిత్తూరులో శుక్రవారం రాత్రి రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హాజరయ్యారు.ఈ సందర్భంగా డీజీపీని ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసి,పూలమొక్క అందించి సాదర స్వాగతం పలికారు.అనంతరం జరిగిన సమావేశంలో ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణపై డీజీపీ విస్తృతంగా చర్చించారు.ప్రజలకు పారదర్శ కమైన,.వేగవంతమైన పోలీసింగ్ సేవలు అందించాలని,శాంతిభద్రతలకు భంగం కలిగించే శక్తులపై కఠినంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.డీజీపి ఆదేశాల మేరకు పనిచేసి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.



ప్రజాసీమ

# రైఫిల్ షూటింగులో శశిధర్ నాయుడుకి బంగారు పతకం

## - డాక్టర్ సేతు,రామదాసు చౌదరి,జంగాల శివరాం ప్రశంసలు

## - జాతీయస్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్ష





**మదనపల్లె (ప్రజా సీమ) :**

జాతీయస్థాయి రైపిల్ షూటింగ్ క్రీడలో రాణించి తల్లిదండ్రులు, మదనపల్లి పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విజయభారతి విద్యాసంస్థ అధినేత డాక్టర్ ఎన్.సేతు,రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాసు చౌదరి,ఏఎంసీ చైర్మన్ జంగాల శివరాంలు శశికి సూచించారు. వారితో పాటు పలువురు ప్రముఖులు శశిధర్ నాయుడుకి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేకంగా అభినందిం చారు. అన్నమయ్య జిల్లా,మదనపల్లికి చెందిన సీడ్స్ మల్లికార్జున నాయుడు కుమారుడు కోపూరి శశిధర్ నాయుడు హైదరాబాద్ గచ్చిబౌలిలో రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రేంజ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో జరిగిన ఓపెన్ సైట్ 22 రైఫిల్ 50 మీటర్స్ ఘాటింగులో శశిధర్ ప్రథమ స్థానం కైవసం చేసుకొని బంగారు పథకం సాధించాడు. కోపూరి శశిధర్ నాయుడుకి రైఫిల్ అసోసియేషన్ వారి చేతులు మీదుగా బంగారు పతకం అదించారు.శశిధర్ నాయుడు మదనపల్లికి చేరుకోవడంతో అతని మిత్రులు, కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్, మదనపల్లి ఇంచార్జి గంగారపు రాందాస్ చౌదరి,మదనపల్లి ఏయంసి చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ శాలువతో సత్కరించి అభినందనలు తెలియ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మన అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన యువకుడు కోపూరి శశిధర్ నాయుడు బంగారు పతకం అందుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు.ఇదే స్పూర్తితో రైఫిల్ షూటింగులో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిరివేలు చరణ్,యాలగిరి దొరస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కురబ రెడ్డి మోహనపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

## - తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద కురవపల్లె వాసుల నిరసన

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పోతపోలు పంచాయతీ,కురవపల్లెలో నివసిస్తున్న కురవ కులానికి చెందిన రెడ్డి మోహన్ అనే వ్యక్తి మదనపల్లెలో దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి తురకపల్లె మీదుగా తన గ్రామానికి వెళ్తున్న సమయంలో అక్కడ ఇద్దరు ముస్లిం యువకులు ద్విచక్ర వాహనాలతో రోడ్డుకు అడ్డుగా ఉండగా,పక్కకు తొలగాలని ఉద్దేశంతో హారన్ వేశాడు.దీంతో ఆ యువకులు ఎందుకు హారన్ వేశావు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెడ్డి మోహనపై దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో రెడ్డి మోహన్ చేతికి,దవడ భాగంలో తీవ్రగాయాలయ్యాయి.అక్కడి నుంచి తప్పించుకొని ఎట్టకేలకు రెడ్డి మోహన్ స్వగ్రామానికి చేరుకుని విషయాన్ని గ్రామస్తులకు తెలియజేశారు.వారు రెడ్డి మోహనకు మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స అందించి శనివారం ఉదయం తాలూకా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అనంతరం సిఐకి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కురవపల్లి ప్రజలు మాట్లాడుతూ తాము గ్రామానికి వెళ్లాలంటే తురకపల్లి మీదుగా వెళ్లాలని అక్కడ కొందరు యువకులు తరచూ మద్యం,గంజాయి మత్తులో రోడ్డుకు అడ్డంగా ద్విచక్ర వాహనాలు నిలిపి రాకపోకల చేస్తున్న వారిపై దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే మార్గంలో పాఠశాలల సైతం ఉన్నాయన్నారు.దీంతో ఈ మార్గంలో వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకమీదట ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.రెడ్డి మోహనపై దాడి చేసిన వారిని పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని,ఈ విషయాన్ని అంత తేలికగా వదలమని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి బాధితుడికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.తాలూకా పోలీస్ స్టేషనుకి కురవపల్లి వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి రెడ్డి మోహనకు మద్ధతుగా నిలిచారు.




# పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

**తిరుపతి (ప్రజా సీమ)**

ఈనెల 28, 29, 30 తేదీలలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వీ.బాలకృష్ణ నాయక్ మరియు రాష్ట్ర ఎన్ వి బి డి సీ పి విభాగం యొక్క డిప్యూటీ డైరెక్టర్ మరియుతిరుపతి జిల్లా పల్స్ పోలియో కార్యక్రమ పరిశీలకులు ఏటి రామనాథ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో తిరుపతి జిల్లా పరిశీలకులు రామనాథ రావు మాట్లాడుతూ రేపు జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఆదివారం నాడు జిల్లా వ్యాప్తంగా 1937 పోలియో చుక్కల కేంద్రాలలో పోలియో చుక్కలు వేస్తారని, సోమ మంగళవారాల్లో సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ సాధారణ టీకాలతో పాటు రేపు అదనంగా రెండు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రయాణంలో ఉన్నా,ఆసుపత్రిలో ఉన్నా, సమీపంలోని పోలియో చుక్కల కేంద్రానికి వెళ్లి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ భాగస్వాములై పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఈ ర్యాలీ డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి ఎస్వీ మెడికల్ కాలేజీ వరకు" నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు" " పోలియో చుక్కలు వేయించండి - పోలియో వ్యాధిని నిర్మూలించండి", " రెండు పోలియో చుక్కలు-బిడ్డకు పోలియో వ్యాధి నుండి రక్షణ" లాంటి నినాదాలతో కొనసాగింది. అనంతరం ఎస్వీ మెడికల్ కాలేజీ వద్ద మానవహారం ఏర్పాటు చేసి పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో డి ఐ ఓ డాక్టర్ శాంతకుమారి, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, కార్యా లయం సిబ్బంది, పద్మావతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆరోగ్య కార్యకర్తలు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .




# పారిశ్రామిక పార్కుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## - భూ బ్యాంక్ అభివృద్ధిపై దృష్టి సారించాలి

## - ఎంఎస్ఎంఈ పార్కుల పనులు వెంటనే ప్రారంభించాలి

## - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు పారిశ్రామిక పార్కుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం మదనపల్లి కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఏపీఐఐసీఅధికారులు,సబ్ కలెక్టర్,ఆర్డీఓ తదితరులతో జిల్లాలోని పారిశ్రామిక పార్కుల అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.జిల్లాలో ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక పార్కుల స్థితిగతులు,ఎదురవుతున్న సమస్యలు,వాటి పరిష్కార చర్యలపై సంబంధిత జోనల్ మేనేజర్లతో చర్చించారు.జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం శిబ్యాల మరియు తంబళ్లపల్లి నియోజకవర్గం కుక్కరాజుపల్లి ప్రాంతాల్లో ప్రతిపాదిత ఎంఎస్ఎంఈ పార్కుల పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ పార్కులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత సబ్ కలెక్టర్,ఆర్డీఓ,జోనల్ మేనేజర్లకు సూచించారు.అలాగే జిల్లాలో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన భూ బ్యాంక్ అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,ఆర్డీవో శ్రీనివాస్,ఏపీఐఐసీ జెడ్ ఎం సుబ్బారావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నేడు ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సులు

## ఓటర్ల సందేహాల నివృత్తికి ప్రత్యేక కార్యక్రమాలు తాహసిల్దార్ మురళీకృష్ణ

**పుల్లంపేట(ప్రజా సీమ)**

తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిధిలోని 45 పోలింగ్ స్టేషన్‌లలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ మురళీకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలోని అనుకూలమైన ప్రభుత్వ పాఠశాల లేదా గ్రామ సచివాలయ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాలకు బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఓటర్లు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేయడం, ఓటరు జాబితా సవరణలు, కొత్త ఓటరు నమోదు, ఓటరు వివరాల మార్పులు, దరఖాస్తుల సమర్పణ ప్రక్రియపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.అలాగే కార్యక్రమానికి హాజరయ్యే ఓటర్ల సందేహాలను సంబంధిత అధికారులు నివృత్తి చేస్తారని, ఓటరు జాబితా ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని వివరాలను అందిస్తామని చెప్పారు.మండలంలోని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ తమ పోలింగ్ స్టేషన్ పరిధిలో నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు.




# ఎన్జీవో లేఅవుట్ లో రహదారుల ఆక్రమణలు తొలగించాలి

## కలెక్టర్‌కు అడ్వకేట్ జోగి శ్రీనివాసులు ఫిర్యాదు

**కడప, జూన్ 27 (ప్రజా సీమ):**

కడప నగరం శివారులోని సబ్ జైలు సమీపంలోని న్యూ ఎన్‌జీఓ కాలనీ బీ-బ్లాక్, సింగం శెట్టి వీధి బ్యాక్‌లైన్ ప్రాంతంలో ప్రజా రహదారులు, ఎన్‌జీఓ లేఅవుట్ సైట్లపై జరుగుతున్న ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని కోరుతూ అడ్వకేట్ జోగి శ్రీనివాసులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం, సర్వే నంబర్ 1043/1లోని ప్లాట్ నంబర్ 942-డి పరిసర ప్రాంతంలో కొందరు వ్యక్తులు గుడి పేరుతో ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండానే ప్రజా ప్రయోజనార్థం కేటాయించిన రహదారులను ఆక్రమించి, వాటిని తమ సొంత స్థలాలుగా చూపిస్తూ కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఎన్‌జీఓ లేఅవుట్‌కు చెందిన సైట్లు, రహ దారులను ఆక్రమించి కొత్త నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత ఎన్‌జీఓ లేఅవుట్ పర్యవేక్షకుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసు కోలేదని, దీంతో స్థానిక ప్రజలకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఏర్పడటం జరుగు తున్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు.మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో వెంటనే స్థల పరిశీలన నిర్వహించి, ప్రజా రహదారులు, ప్రజా ప్రయోజన స్థలాలపై జరిగిన ఆక్రమ ణలను తొలగించాలని, అక్రమ నిర్మాణాలను అడ్డుకుని ఎన్‌జీఓ లేఅవుట్‌కు సంబంధించిన ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# మహా ప్రవక్తను దూషించిన వ్యక్తి పై కేసు నమోదు కు ముస్లిం నేతల డిమాండ్

**కడప ప్రజా సీమ:**



ప్రపంచ మానవ మహోపకారి మహమ్మద్ ముస్తఫా సొల్లల్లాహు అలైహి వసల్లం వారి తోపాటుగా వారి ధర్మపత్ని పై దురుద్దేశపూర్వకంగా అనుచిత వ్యాఖ్యలు చేసి వీడియో వైరల్ చేసిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్కతాకు చెందిన నాజియా ఇలాహి ఖాన్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కడప జిల్లా ఎస్పీ విశ్వనాథ్ కు ముస్లిం నాయకులు, ప్రజా ప్రతినిధులు, మత గురువులు సంయుక్తంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు ఫిర్యాదు లో సదరు నాజియా తరచు గా ఇస్లాం, ముస్లిం, మహా ప్రవక్త పై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తోందని ఆరోపించారు. అంతేకాకుండా ఇస్లాం సంప్రదాయాలను కూడా కించపరుస్తోందని విమర్శించారు. ప్రతిసారి ఇస్లాం వివాహం ,ప్రవక్త వారి దాంపత్య జీవితం, ఇతర సున్నిత విషయాలపై అమానుష పదజాలం ఉపయోగిస్తూ దైవదూషణకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు. ఈ విధంగా సోషల్ మీడియాలో వైరల్ చేసిన వీడియో ఆధారంగా సదరు మహిళపై వెంటనే కేసు నమోదు చేయాలని కోరారు. సైబర్ లా ప్రకారం సోషల్ మీడియాలో వైరల్ చేసిన వీడియో ద్వారా ఫిర్యాదు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. యమానుష వ్యక్తులపై యావత్తు ముస్లింలు తీవ్ర మనోవేదనకు గురయ్యారని తెలిపారు. వరుసగా మహా ప్రవక్త, ఇస్లాంపై దురుద్దేశపూర్వకంగా అమానుష వ్యాఖ్యలు చేస్తూ వస్తున్న సదరు మహిళ వెనుక కుట్రదారులు ఎవరు అనే కోణంలో విచారణ ద్వారా సమాజానికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. మత విద్వేషాన్ని రగిలిస్తూ తమ మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తున్న వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా ఎస్పీ విశ్వనాథ్ న్యాయపరమైన సలహా తీసుకొని చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్పీని కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత అమీర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రహమతుల్లా ఖాన్, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్, మత గురువులు అబ్దుల్ రెహ్మాన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రతినిధులు ఎస్. హమీద్, రఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నంగనూరుపల్లెలో ఘనంగా సీతారాముల విగ్రహ మహోత్సవం





ప్రొద్దుటూరు ప్రజా సీమ:

ప్రొద్దుటూరు మండలం మండలం నంగనూరు పల్లె గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించిన సీతా రామాలయంలో సీతా రాముల విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, కలస ప్రతిష్ట ఘనంగా జరిగింది. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో హోమాలు, గణపతి పూజ, శ్రీ సీతారామాంజనేయుల పూజలు కోలా హోలంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం, రాత్రి గ్రామోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు క్రిష్టిపాటి మంజునాథ శర్మ, షావలి వెంకట రమణ మాట్లాడుతూ తమ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున సీతారామ విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభం ప్రతిష్ట జరగడానికి ముఖ్య కార్య నిర్వాహకుడిగా ప్రొద్దుటూరు బంగారు వ్యాపారి ఎస్విఎస్ జ్యువెలర్స్ అధినేత అహ్మద్ హుస్సేన్ ఎంతో పెద్ద మనసుతో ఈ కార్యక్రమానికి సహాయం చేశారన్నారు. ఈ సందర్భంగా ఇక్కడికి వచ్చిన ప్రముఖులకు గ్రామ ప్రజలకు తాము ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఏఎస్పి విబు కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, టిడిపి నాయకుడు సురేష్ నాయుడు, కొత్తపల్లె మాజీ సర్పంచ్ శివచంద్రారెడ్డి తదితరులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో సత్య నారాయణ నాయుడు, భైరగాని నాగ మునయ్య, షావలి వెంకటరమణ, మేకల వెంకటనారాయణ, శివేరి నాగేశం, శావలి శివయ్య, భైరగాని డాక్టర్ గుర్రప్ప, నడిపి గురప్ప, షావలి గంగిరెడ్డి, భైరగాని బాలయ్య, షావలి గోపాల్, షావలి గంగిరెడ్డి, గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భాకరాపేటలో విస్తృత వాహనాల తనిఖీ మండల ఎస్సై పోకల హారిక

సిద్ధవటం( ప్రజా సీమ ప్రతినిధి)

కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం సిద్ధవటం మండల ఎస్సై విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు మండలంలోని భాకరాపేట ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వద్ద ఎస్సై హారిక విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారునికి లైసెన్స్ వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అతివేగం ప్రమాదకరమని సూచించారు వాహన పత్రాలు హెల్మెట్ ధరించని 10 ద్విచక్ర వాహన దారులకు ఒక్కో వాహనానికి 185, రూ, ఫైన్ విధించామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు





## డెంగ్యూ నివారణ మాసోత్సవ బ్యానర్ ఆవిష్కరణ

ప్రజా సీమ : తిరుపతి,వైద్యం.

జూలై నెల డెంగ్యూ నివార ణ మాసోత్సవంగా నిర్ధారించిన నేపథ్యంలో తిరుపతి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్ మరియు డిప్యూటీ డైరెక్టర్ ఏటి.రామనాథం డీఎంహెచ్వో కార్యాలయము నందు డెంగ్యూ నివారణ మాసోత్సవ బ్యానర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నిర్మూలన కొరకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది జూలై 1 వ తారీకు నుండి 31 వ తారీకు వరకు డెంగ్యూ నివారణ మాసోత్సవ కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రజలందరికీ డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కల్పించి వ్యాధి బారిన పడకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జీ.కె.రూప్ కుమార్ ,జిల్లా ప్రోగ్రాం అధికారులు ,జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మదనపల్లెలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు అపూర్వ ఘట్టం

### - టిడిపి సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ హర్షం

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,చిత్తూరు బస్టాండ్,బహుదా కాలువపై మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు ఓ చారిత్రాత్మక ఘట్టమని తెలుగుదేశం సీనియర్ నేత ఆర్.జె.వెంకటేష్ హర్షం చేశారు.శనివారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా జరిగిన ఈ విగ్రహావిష్కరణకు పెద్దఎత్తున కూటమి నాయకులు తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ హాజరు కాగా ఎమ్మెల్యే ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ అష్టప్రధానులు అనే మంత్రి మండలి నియమించి ప్రజలకు మంచిపాలన అందించారని,గొప్పపరిపాలన దక్షుడు,పోరాట యోధుడుగా కీర్తి గడించారన్నారు. హైందవ ధర్మ స్థాపన కోసం శివాజీ కృషి అమోఘమని కొనియాడారు. భారతదేశ చరిత్రలో శివాజీది సుస్థిర స్థానం అని వెల్లడించారు.అటువంటి మహనీయుడు విగ్రహం మదనపల్లెలో ఏర్పాటు చేసుకోవడం శుభసూచకమన్నారు.ఇంతటి బృహత్తర కార్యక్రమానికి తాను హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు.



## కాన్సర్ తో ఎస్టీ కాలనీ వాసి మృతి

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజా రెడ్డి

రైల్వే కోడూరు (ప్రజా సీమ)

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం రాఘవరాజపురం పంచాయతీకి చెందిన ఎస్టీ కాలనీవాసి సొంటి వెంకటసుబ్బయ్య క్యాన్సర్ వ్యాధితో మరణించగా విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యు లు రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ప్రజా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు అంత్యక్రియల నిమిత్తం 10,000 ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మల్లు రఘురామ్ రెడ్డి,మల్లు సుధాకర్ రెడ్డి, ఆర్వి రమణ, శ్రీనివాసులు రెడ్డి, బై రెడ్డి అనిల్ రెడ్డి మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## భాకరాపేటలో శ్రీశ్రీశ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు

సిద్ధవటం ప్రజా సీమ ప్రతినిధి

సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం నందు శనివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక గ్రామస్తులు స్వామివారికి మంద హాసనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అనం తరం ప్రసన్న ఆంజనేయ స్వామి దర్శించు కున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## రామిరెడ్డి ఓబుళరెడ్డిని పరామర్శించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజా రెడ్డి.

రైల్వే కోడూరు (ప్రజాసీమ )

ఇటీవల కిడ్నీ శస్త్రచికిత్స తీసుకుని విశ్రాంతి తీసుకుంటున్న రామిరెడ్డి ఓబుల్ రెడ్డి ని రాఘవరాజుపురం లోని స్వగృహానికి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. ఈ సందర్భంగా ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్ ఆర్వి రమణ,సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి రెడ్డి,రమణ రెడ్డి, బైరెడ్డి అనిల్ రెడ్డి, కంభం శ్రీనివాసులు రెడ్డి,బత్తల సుబ్రమణ్యం,అనంతరాజూపేట షఫీ , అనంతరాజుపేట మణి, కుంచం హరి, సంటి నాగరాజు మరియు పార్టీ నాయకులు ద్వజారెడ్డితో పాటు వున్నారు.



## రైతు బజారులో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ - ప్రసాద్ రావు డీఈవో

ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్.

తిరుపతిలోని అన్నమయ్య సర్కిల్ రైతు బజార్ లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ప్రారంభించడం జరిగింది. ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియాగదారులకు అందించడం కోసం రైతు బజార్ లో ఈ స్టాల్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఈ స్టాల్ వల్ల ప్రతి ఒక్కరికి ప్రకృతి వ్యవసాయ పద్దతి లో పండించిన ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని అదేవిధంగా ప్రకృతిలో పండించినటువంటి ఉత్పత్తులను తీసుకోవడం వల్ల మనవ జీవన ప్రమాణాలు పెరిగి ఆరోగ్యకరంగా ఉంటామని డి ఏ ఓ ప్రసాద్ రావు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు ఎ.మేనేజర్ షణ్ముఖం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించినటువంటి రైతులకు ఈ రైతు బజార్ లో స్టాల్ ఏర్పాటు చెయ్యడం వల్ల అమ్ము కోవడానికి మార్కెటింగ్ అనేది సులభతరం అవుతుందని అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కావాలి అనుకున్నవారికి ఈ రైతు బజార్లో స్టాల్ ఏర్పాటు చెయ్యడం వల్ల కొనుగోలు దారులకు ఆకుకూరలు, కూరగాయలు పండ్లు , చిరుధాన్యాలు, పప్పు దినుసులు, నూనెలు మొదలగు అన్ని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఈ స్టాల్ లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించినటువంటి రైతుల దగ్గర నుంచి నేరుగా ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతు బజార్లో అగ్రికెటర్ ద్వారా అందుబాటులో ఉంచడం జరుగుతునదాని వివరించారు. మార్కెటింగ్ డీఈవో సురేంద్ర మాట్లాడుతూ ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆహారం తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. రైతు బజార్ లో డిజి రైతు బజార్ ను డీఈవో ప్రసాద్ రావు విజిట్ చెయ్యడం జరిగింది. రైతు బజారు లో డిజి ఆన్లైన్ వాట్సాప్ మరియు కాల్ లో ఆర్డర్ చేసుకోవడం వల్ల రైతు బజార్ ధరలకే నేరుగా రైతుల నుంచి తాజా కూరగాయలు, పండ్లు మీ ఇంటి వద్దకే డెలివరీ పొందవచ్చు అని డి ఏ ఓ మార్కెటింగ్ సురేంద్ర వివరించారు. రైతుబజార్ నుంచి తక్కువ ధరలకే తాజా కూరగాయలు, పండ్లు వినియోగదారులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచి సరఫరా చేసి సులభతరమైన ఆన్లైన్ ఆర్డర్ మరియు డోర్ డెలివరీ సేవలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ కూడా ఈ రైతు డీజీ రైతు బజార్ సేవలను ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది.





# గూడూరులో వీసీకే చీఫ్ తోల్ తిరుమావళవన్‌కు బహుజన నాయకుల ఘన స్వాగతం

## తోల్ తిరుమావళవన్‌ను కలిసిన బహుజన యూత్ ఫోర్స్ నాయకులు

**ప్రజా సీమ ప్రతినిధి - గూడూరు రూరల్**

చెన్నై నుండి ఒంగోలు వరకు పర్యటన నిమిత్తం ప్రయాణిస్తున్న వీసీకే పార్టీ చీఫ్ తోల్ తిరుమావళవన్ ని గూడూరులో బహుజన నాయకులు ఆత్మీయంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు భూపతి మోహన్ సాయి, భూపతి పోలయ్య, నెల్లూరు.సుబ్రమణ్యం, పసల చిరంజీవి, బహుజన యూత్ ఫోర్స్ గౌరవ సలహాదారులు దార్ల ఏడుకొండలు పాల్గొన్నారు. బహుజన సమాజ అభ్యున్నతి, సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారానికి తోల్ తిరుమావళవన్ చేస్తున్న కృషిని వారు అభినందించారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు...



# ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా మద్దాలి

## కంద్రిగలో పీఎస్ నెం.191ను తనిఖీ చేసిన తహసీల్దార్

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా కోట తహసీల్దార్ జయ జయ రావు మద్దాలి కంద్రిగ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెం.191ను పరిశీలించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సక్రమంగా జరుగుతున్న తీరును తనిఖీ చేసి అవసరమైన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు బిఎల్ఓలు నిర్వహిస్తున్న పని తీరు, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, పేర్ల తొలగింపు వంటి అంశాల పై ఆరా తీశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల సిబ్బంది, బీఎల్ఓలు పాల్గొన్నారు...



# తెలుగు గంగ బ్రాంచ్ కెనాల్ గేట్లు పరిశీలన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**ప్రజా సీమ ప్రతినిధి - నాయుడుపేట**

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించి సాగునీటి సమస్యల పై వారి అభిప్రాయాలను శనివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల.విజయశ్రీ తెలుసుకున్నారు. అనంతరం సూళ్లూరుపేట మరియు దొరవారిసత్రం మండలాల్లోని తెలుగు గంగా బ్రాంచ్ కెనాల్, గేట్లు మరియు ఫీల్డ్ ప్రాంతాలను ప్రత్యక్షంగా ఎమ్మెల్యే అధికారులకు కలిసి పరిశీలించారు. అనంతరం ఆ ప్రాంతంలోని రైతులు తాగు నీరు, సాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను నేరుగా ఎమ్మెల్యే విజయశ్రీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ..రైతుల సమస్యలను ఓర్పుగా విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి తెలుగు గంగా కాలువల ద్వారా తాగునీరు, సాగునీరు ఎటువంటి అంతరాయం లేకుండా అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. రైతులకు అవసరమైన నీటి సరఫరా నిరంతరం జరిగేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల.సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట.రమేష్, నెలవల పార్థసారథి, తాహసిల్దార్ రాజేంద్ర, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...





# ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లు, బదిలీల పై ఫ్రీజింగ్ గడువు జులై 5కు పొడిగింపు

**ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది**

**రాష్ట్రపతి ఉత్తర్వులు 2025 అమలులో భాగంగా ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియ**

**జూన్ 30 నాటి ఖాళీలను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని ఆదేశాలు**

**జిల్లా, జోనల్, మల్టీ జోనల్ కేడర్ల కేటాయింపునకు మూడు అంచెల కమిటీలు**

**అమరావతి సచివాలయంలో 16 ఉద్యోగ సంఘాల నాయకులతో అధికారులు ప్రత్యేకంగా సమావేశం**

**ప్రజా సీమ ప్రతినిధి - అమరావతి**

ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. రాష్ట్రంలో ఉద్యోగుల ప్రమోషన్లు పోస్టుల అప్‌గ్రేడ్, బదిలీలపై విధించాలనుకున్న ఫ్రీజింగ్‌ను తాత్కాలికంగా వాయిదా వేసింది. ఈ నెల 25 నుంచి అమల్లోకి రావాల్సిన ఈ నిబంధన గడువును జులై 5వ తేదీ వరకు పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో ప్రభుత్వం ఈ మేరకు సవరణ మెమో జారీ చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వులు 2025ను అమలు చేసే ప్రక్రియలో భాగంగా సాధారణ పరిపాలన శాఖ జీఏడీ తొలుత ఒక మెమో జారీ చేసింది. దీని ప్రకారం ఉద్యోగుల ప్రమోషన్లు, పోస్టుల అప్‌గ్రేడ్, బదిలీల ప్రక్రియపై జూన్ 25 నుంచి ఫ్రీజింగ్ అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఈ నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అమరావతి సచివాలయంలో 16 ఉద్యోగ సంఘాల నాయకులతో అధికారులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ముఖ్యంగా పదవీ విరమణ కారణంగా ఏర్పడే ఖాళీలను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేసేందుకు వీలుగా ఫ్రీజింగ్‌ను వాయిదా వేయాలని వారు కోరారు. ఉద్యోగ సంఘాల వినతులను సానుకూలంగా పరిశీలించిన ప్రభుత్వం, ఫ్రీజింగ్ అమలు తేదీని జులై 5కు మారుస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు జీఏడీ తాజాగా సవరణ మెమోను విడుదల చేసింది. జులై 5వ తేదీ లోపు పదోన్నతులు, పోస్టుల అప్‌గ్రేడ్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్ని శాఖలను ఆదేశించింది. ముఖ్యంగా జూన్ 30 నాటికి ఏర్పడే ఖాళీలను కూడా పదోన్నతుల ద్వారా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ డీపీసీ సమావేశాలను వెంటనే నిర్వహించి అర్హులైన వారందరికీ ప్రమోషన్లు కల్పించాలని సూచించింది. అవసరమైన చోట డిప్యుటేషన్లు బదిలీలకు కూడా అనుమతి ఇచ్చింది.

**మూడు అంచెల కమిటీల ఏర్పాటు**

రాష్ట్రంలో కొత్త జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లు ఏర్పడిన నేపథ్యంలో ఉద్యోగుల కేడర్ల పునర్వ్యవస్థీకరణ తప్పనిసరి అయింది. ఈ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం మూడు అంచెల కమిటీలను ఏర్పాటు చేసింది. జిల్లా స్థాయి కమిటీ కలెక్టర్ చైర్మన్‌గా ఉండే ఈ కమిటీ, జిల్లా కేడర్ పోస్టుల కేటాయింపులను పర్యవేక్షిస్తుంది.

**శాఖాధిపతుల కమిటీ:**

సంబంధిత శాఖాధిపతి చైర్మన్‌గా ఉండి, జోనల్ కేడర్ ఉద్యోగుల కేటాయింపుల ప్రక్రియను పూర్తి చేస్తుంది.

**సచివాలయ స్థాయి కమిటీ:**

ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ లేదా సెక్రటరీ నేతృత్వంలో ఈ కమిటీ పనిచేస్తుంది. ఇది మల్టీ జోనల్ కేడర్ పోస్టుల కేటాయింపులను పర్యవేక్షిస్తుంది. మొత్తం మీద ఫ్రీజింగ్ గడువును ప్రభుత్వం పొడిగించడం వల్ల పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ నిర్ణయం పై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి...

# గురుకుల అభివృద్ధికి కృషి చేసిన నారాయణరావుకు ఘన వీడ్కోలు

## విద్యార్థుల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిన ప్రిన్సిపాల్ నారాయణరావు

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

నెల్లూరు జిల్లా కోట మండలం, కోట పట్టణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర బీసీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కళాశాల ప్రిన్సిపాల్ కోరాడా.నారాయణ రావు పదవీ విరమణ మహోత్సవమును పూర్వ విద్యార్థుల సంఘము ఘనంగా నిర్వహించారు. పదవీ విరమణ సందర్భంగా..ఈ గురుకులంలో ఇతర గురుకులాల్లో నారాయణ రావు వద్ద విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు సంఘటితమై ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కోట పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాల ఆవరణలో వేదికను సొంత నిధులతో ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థుల బృందము నారాయణరావు మరియు ఆయన సతీమణిని బ్యాండు మేళాలతో పూర్వ విద్యార్థుల బుజస్కందాల పై సభా వేదిక వద్దకు తీసుకువచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముందుగా ఈ కళాశాల మొదటి ప్రిన్సిపాల్ మరియు ప్రస్తుత ప్రిన్సిపాల్ నారాయణరావు, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాకి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళి అర్పించారు. సభా వేదిక నుంచి వక్తలు మాట్లాడుతూ..1988వ సంవత్సరంలో పీవీ నరసింహారావు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి. తారక రామారావు, స్థానిక నేతల ప్రోద్బలంతో కోట పట్టణంలో బీసీ గురుకులాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్యామసుందర్ రెడ్డి ఈ కళాశాలకు 10 ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. నాడు మూడో తరగతి నుంచి నేటి ఇంటర్మీడియట్ వరకు వేలాది మంది విద్యార్థులకు విద్య ఈ గురుకులం విద్యాబుద్ధులు నేర్పించిందన్నారు. 2022లో ప్రధానాచారులుగా బాధ్యతలు చేపట్టిన కోరాడ.నారాయణరావు రాకతో ఇక్కడ పరిస్థితులన్నీ మారిపోయాయి అన్నారు. అప్పటి వరకు ఇంటర్మీడియట్ వరకే విద్యను బోధిస్తున్న గురుకుల విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీ పరీక్షలు అయినా ఐఐటి, నీట్ లకు సిద్ధం చేయడానికి ప్రత్యేక తరగతులు నారాయణ రావు ఉన్నతాధికారుల నాయకుల సహకారంతో ఇక్కడ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నారాయణ రావు కృషి పట్టుదలతో జేఈఈ మెయిన్స్, నీట్ లో శిక్షణ పొందిన విద్యార్థులు ర్యాంకులు ససాధించడ జరిగిందన్నారు. నారాయణరావు నిరంతర పర్యవేక్షణలో గురుకులంలో విద్యా వ్యవస్థ పటిష్ట స్థితికి చేరుకుందన్నారు. ఆయన కృషికి నిదర్శనమే బీసీ గురుకుల పాఠశాలకు ఎంపీసీ, ఎంఈసి విభాగంలో రాష్ట్ర స్థాయి అవార్డు సాధించడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలలో పదవ తరగతిలో అత్యున్నత ఫలితాలను సాధించడమే కాకుండా ట్రిపుల్ ఐటీలో బీసీ గురుకులం నుంచి ఎక్కువ మంది విద్యార్థులు సీట్లు సాధించడం జరిగిందన్నారు. ఇక్కడ విద్యార్థులు సాధిస్తున్న ఫలితాలను చూసి ఇతర ప్రాంతాల నుంచి కూడా రెకమండేషన్లతో సీట్ల కొరకు ప్రయత్నించడంతో ఇక్కడ చదువుకోవడానికి సీట్లు సాధించడానికి విద్యార్థుల్లో తీవ్ర పోటీ ఏర్పడిందన్నారు. కోట పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాలకు ప్రధాన ఆచార్యులు నారాయణరావు రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకొచ్చారన్నారు.

**బీసీ గురుకులానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు**

**ఇది అందరి సహకారం - ప్రధాన ఆచార్యులు కోరాడ నారాయణరావు**

నెల్లూరు జిల్లా కోట పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ కళాశాలకు రాష్ట్ర స్థాయిలో ప్రధాన కారణం అందరి సహకారమే అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు నారాయణరావు మాట్లాడుతూ.. గత 37 సంవత్సరాలుగా రాష్ట్రంలోని వివిధ





చోట్ల గురుకులాల్లో ఉపాధ్యాయులుగా ప్రధాన ఆచార్యులుగా పని చేయడం జరిగిందన్నారు. ఎక్కడ పని చేసినా ఆ గురుకులంలో అత్యున్నత విద్యా ప్రమాణాలను విద్యార్థులకు అందించడం జరిగినది అన్నారు. నేటి సమాజంలో తల్లిదండ్రులు ప్రైవేటు విద్యకు ఆరాటపడుతున్న ఆ విద్యను అందుకోలేని ఎంతో మంది పేదలు గురుకుల పాఠశాలలో విద్యార్థిని చేర్పిస్తున్నారు అన్నారు. గురుకుల పాఠశాలల మీద నమ్మకంతో తల్లిదండ్రులు మాపై ఉంచిన నమ్మకాన్ని వారి ఆశలను ఆశయాలను నెరవేర్చడానికి ఎక్కడ పని చేసినా నిబద్ధతతో పని చేశానన్నారు. ముఖ్యంగా కోట బీసీ గురుకులంలో విద్య అభివృద్ధికి శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేశాను అన్నారు. తన వద్ద విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు చేస్తుండడం మా గురుకులానికి నాకు గర్వకారణం అన్నారు. వారి ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమం జరగడం అంతకంటే అదృష్టం అన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరుచున్నామన్నారు. కోట బీసీ గురుకులంలో గత ఐదు సంవత్సరాలుగా తన ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించడానికి సహకరించిన బోధన, బోధ నేతల సిబ్బందికి స్థానికులకు అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్, పూర్వ విద్యార్థులు శ్రీను రాధా, కృష్ణ, రాజు, సురేష్, బీసీ గురుకులం బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు...

# పారిశుధ్య సమస్యల పై కోటలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు

## కోట మండల అభివృద్ధి అధికారి దిలీప్ కుమార్ నాయక్

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

నెల్లూరు జిల్లా కోట పంచాయతీలో పారిశుధ్యం పై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కోట మండల అభివృద్ధి అధికారి దిలీప్ కుమార్ నాయక్ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సీమ ప్రతినిధితో మాట్లాడుతూ..కోట పట్టణంలో గ్రీన్ అంబాసిడర్స్ కొరత ఉన్నందున పారిశుధ్య నిర్వహణలో కొంత ఇబ్బంది జరుగుతుందన్నారు. కోట పంచాయతీ అర్బన్ పంచాయతీగా మారనున్న నేపథ్యంలో పంచాయతీలో జనాభా పంచాయితీ విస్తరణ శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణలో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రస్తుతం పంచాయితీలు స్పెషల్ ఆఫీసర్ల పరిధిలో ఉండడంతో ఉన్నత అధికారులతో చర్చించి అదనంగా గ్రీన్ అంబాసిడర్స్ నియామకం కూడా చేపడతామన్నారు. వీలైనంతత్వరగా కోట క్లీన్ సిటీగా ఉంచేందుకు ప్రయత్నిస్తామన్నారు. అందుకు ప్రజలందరూ సహకరించాలని ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను చెత్త బుట్టలు, చెత్త సేకరణ యంత్రాలకు తరలించాలని కోరుచున్నామన్నారు...



# స్విమ్స్ నందు కృత్రిమ మేధతో వైద్య విద్య

## - వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులపై ప్రత్యేక వర్క్ షాప్

**ప్రజా సీమ : తిరుపతి,వైద్యం.**

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ హాస్పిటల్ నందు కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్స్ ఏ.ఐ వైద్య విద్యను బోధించే విధానాన్ని వైద్య నిర్ణయాలకు మద్దతు అందించే ప్రక్రియను, అలాగే ఆరోగ్య సంరక్షణ సేవల నిర్వహణను వేగంగా రూపాంతరం చెందిస్తున్న నేపథ్యంలో, ఈ రంగంలో తాజా పరిణామాలను వైద్య విద్యావేత్తలు, వైద్యులు, పరిశోధకులు మరియు సాంకేతిక నిపుణులతో పంచుకోవడానికి శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్విమ్స్ తిరుపతి ఎ.ఐ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక వర్క్ షాప్ ను శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలిపారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్, డీన్ డా. అలోక్ సచన్, రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్. బిట్లా, మెడిసిన్ విభాగాధిపతి సీనియర్ గ్రేడ్ ప్రొ. డా. అల్లాడి మోహన్, అతిథి వక్తలు సహ వ్యవస్థాపకులు మరియు ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఓరుగంటి అరవింద్, జి. మంజునాథ్, అల్లాడి వి. శ్రీకుమార్, ఐ.టి.యస్, ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్, బి.యస్.యన్.యల్., నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సుధారాణి, బయోటెక్నాలజీ విభాగాధిపతి డా. ఉమామహేశ్వరి సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ ఈ వర్క్ షాప్కు సంస్థ సహకారం అందిస్తోంది. మానవ నైపుణ్యాలు మరియు కృత్రిమ మేధ ఏ.ఐ ఆధారిత పని విధానాల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తూ, గుర్తింపు, సామర్థ్యాభివృద్ధి మరియు సమర్థవంతమైన అమలును అనుసంధానించే వినూత్న వేదికగా 1 పనిచేస్తుంది. సేవలంది స్తోందన్నారు. ఈ వర్క్ షాప్ లో ఏ.ఐ ఆధారిత వైద్య విద్య క్లినికల్ డిసిషన్ సపోర్ట్ సిస్టమ్స్ ఆరోగ్య సంరక్షణ నిర్వహణలో ఏ.ఐ వినియోగం, వైద్య



పరిశోధనలో ఆధునిక సాంకేతికత, నైతిక అంశాలు మరియు భవిష్యత్ అవకాశాలపై ప్రముఖ నిపుణులు ప్రసంగించారు. పాల్గొనే అధ్యాపకులు, వైద్యులు, పరిశోధకులు మరియు విద్యార్థులు ఏ.ఐ ఆధారిత వైద్య రంగంలోని తాజా ధోరణులు, వినియోగాలు మరియు సవాళ్లపై సమగ్ర అవగాహన పొందే అవకాశం కలుగుతుందని డా. ఆర్.వి.కుమార్ పేర్కొన్నారు. వైద్య విద్యా వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంతో పాటు, నాణ్యమైన ఆరోగ్య సేవల అందించడంలో కృత్రిమ మేధ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ వర్క్ షాప్ దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 1 వర్క్ సి.ఇ.ఓ. & ఫౌండర్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఓరుగంటి అరవింద్ మరియు సొల్యూషన్ అర్కిటెక్, సైమెన్స్ & మాజీ ఇంజనీరింగ్ లీడర్ ఫోర్డ్ మోటర్ కంపెనీ జి. మంజునాథ్ మాట్లాడుతూ ఈరోజు వైద్యరంగంలో ఏ.ఐ ఒక శక్తివంతమైన భాగస్వామిగా మారిందని, 1 వర్క్ వంటి అధునాతన సాధనాలు వైద్య విద్యను, పరిశోధనలను మరియు క్లినికల్ ఉత్పాదకతను పూర్తిగా మారుస్తు న్నాయన్నారు. మనం సమర్థవంతమైన ఏ.ఐ ప్రాంప్ట్ ను రాయడం నేర్చుకుంటూనే, రోగుల డేటా భద్రత మరియు నైతిక విలువలతో కూడిన







బాధ్యతాయుతమైన ఏ.ఐ. సూత్రాలను పాటించాలని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మనమంతా ఏ.ఐ -సిద్ధమైన ఆరోగ్య నిపుణులుగా మారి, వైద్య రంగ భవిష్యత్తును మరింత మెరుగుపరుద్దామన్నారు. వైద్యరంగంలో ఏ.ఐ విప్లవం, వైద్య విద్యలో ఏ.ఐ మార్పులు, జనరేటివ్ ఏ.ఐ ద్వారా క్లినికల్ ఉత్పాదకత, వైద్య పరిశోధనలు మరియు అభ్యాసం మరింత సులువవుతాయని ప్రముఖ వైద్య నిపుణులు పేర్కొన్నారు. స్విమ్స్ నెట్ వర్క్ ఇంజనీర్ ప్రణయ్ తేజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్.యం.ఓ డా.కోటిరెడ్డి, డా. సతీష్, డిప్యూటీ రిజిస్ట్రార్ డా. యర్రంరెడ్డి, డా. శివరామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే మా లక్ష్యం

**పల్లమాల అంగన్వాడీ కేంద్రంలో విద్యా సామాగ్రి పంపిణీ**

**సామూహిక అక్షరాభ్యాసం - హోమియో మందులు పంపిణీ**

**ప్రజా సీమ - చిల్లకూరు**

నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం పల్లమాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు.వెంకటేశ్వరరావు వారి శ్రీమతి ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఎం.వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి అయిన పలకలు, బలపాలు, చాపలను పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు అందరికీ హిందూ సాంప్రదాయానికి అనుగుణంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. తదుపరి వేసవి కాలంలో వచ్చే సీజన్ వ్యాధులు సోకకుండా చికెన్ పాక్స్ అమ్మవారు అలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా గ్రామస్తులకు చిన్నారులకు హోమియో మందులను పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో అక్షరాస్యత పెంపొందించేందుకు విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన అన్ని అంశాలు దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం.విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ కార్యకర్త ఆయమ్మ గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు...





# పశుపోషణతో అదనపు ఆదాయం

**ప్రతి కుటుంబం పశువులను పోషించాలి**

**డెల్టాతో పోలిస్తే మెట్ట ప్రాంతంలోనే ఎక్కవగా పశుసంపద**

**పాడి రైతులు ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రజా సీమ ప్రతినిధి - తోటపల్లి గూడూరు**

నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలం కోడూరులో పశు వైద్య శిబిరం ప్రారంభించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి.చంద్రమోహన్ రెడ్డి. ప్రభుత్వం ద్వారా పాడి రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలను వివరించిన వైద్యాధికారులు. కోడూరు పశు వైద్యశాల దుస్థితిని గమనించి నూతన భవన నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన సోమిరెడ్డి. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ..వైసీపీ పాలనలో వ్యవసాయ, ఇరిగేషన్ శాఖలతో పాటు పశు సంవర్ధక శాఖను కూడా నిర్లక్ష్యం చేశారు. డెల్టాతో పోలిస్తే మెట్ట ప్రాంతంలోనే పశుపోషణ మెరుగ్గా ఉంది. ఉదయగిరి, ఆత్మకూరు ప్రాంతంలో ప్రతి కుటుంబం పాడి పశువుల పెంపకాన్ని అదనపు ఆదాయ వనరుగా మార్చుకుంది. ఈ ప్రాంత ప్రజలు మాత్రం పశు పోషణ పై అనాసక్తి చూపుతుండటంతో ఏటికేటికి పశు సంపద తగ్గిపోతోంది. ప్రభుత్వం పాడిరైతులకు అనేక విధాలుగా ప్రోత్సాహకాలు అందజేస్తోంది. పశువుల కొనుగోలుకు తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వడంతో పాటు దాణా, పశుగ్రాసం విత్తనాలను సబ్సిడీ పై అందిస్తోంది. క్రమం తప్పకుండా పశువులకు టీకాలు వేస్తున్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన మినీ గోకులాల మంజూరును కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. అవకాశాలన్నింటిని సద్వినియోగం చేసుకుని పశుసంపదను పెంచి అదాయ మార్గాలు పెంచుకోవాలి. సమాజంలో అత్యంత అమాయకులు, నిరక్షరాస్యులు అయిన నిరుపేద గిరిజనుల జీవితాల్లో మార్పు తేవడానికి కృషి చేయాలి. అర్హత కలిగిన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి. మల్లికార్జునపురంలో 280 కుటుంబాలను దత్తత తీసుకున్న ఎస్ఇఐఎల్ కంపెనీ గిరిజనుల జీవితాల్లో మార్పు తేవడానికి కృషి చేస్తోంది. ప్రతి కుటుంబానికి నిత్యావసరాలతో కూడిన వెల్ కమ్ కిట్లు అందజేయడంతో పాటు మేకలు, నాటుకోళ్లు అందజేసి ఆర్థికాభివృద్ధి దిశగా ప్రోత్సహిస్తోంది. ప్రతి బిడ్డను స్కూలుకెళ్లేలా టీడీపీ కార్యకర్తలు కూడా బాధ్యత తీసుకోవాలి. కోడూరు పంచాయతీ పరిధిలోని చెన్నపల్లిపాళెం జిల్లా పరిషత్ హైస్కూలును రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్కూలుగా అభివృద్ధి చేయబోతోందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది అన్నారు...



# పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

**ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్**

తిరుపతి జూన్ 27. 28, 29, 30 తేదీలలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వీ.బాలకృష్ణ నాయక్ మరియు రాష్ట్ర ఎన్ వి బి డి సీ పి విభాగం యొక్క డిప్యూటీ డైరెక్టర్ మరియుతిరుపతి జిల్లా పల్స్ పోలియో కార్యక్రమ పరిశీలకులు ఏటి రామనాథ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో తిరుపతి జిల్లా పరిశీలకులు రామనాథ రావు మాట్లాడుతూ రేపు జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఆదివారం నాడు జిల్లా వ్యాప్తంగా 1937 పోలియో చుక్కల కేంద్రాలలో పోలియో చుక్కలు వేస్తారని, సోమ మంగళవారాల్లో సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ సాధారణ టీకాలతో పాటు రేపు అదనంగా రెండు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రయాణంలో ఉన్నా,ఆసుపత్రిలో ఉన్నా, సమీపంలోని పోలియో చుక్కల కేంద్రానికి వెళ్లి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు.తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ భాగస్వాములై పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఈ ర్యాలీ డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి ఎస్వీ మెడికల్ కాలేజీ వరకు" నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు" " పోలియో చుక్కలు వేయించండి -పోలియో వ్యాధిని నిర్మూలించండి", " రెండు పోలియో చుక్కలు-బిడ్డకు పోలియో వ్యాధి నుండి రక్షణ" లాంటి నినాదాలతో కొనసాగింది. అనంతరం ఎస్వీ మెడికల్ కాలేజీ వద్ద మానవహారం ఏర్పాటు చేసి పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో డి ఐ ఓ డాక్టర్ శాంతకుమారి, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, కార్యాలయం సిబ్బంది, పద్మావతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆరోగ్య కార్యకర్తలు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



# సత్యనారాయణ రెడ్డి అని పరామర్శించిన..నేదురుమల్లి

**ప్రజా సీమ ప్రతినిధి - పెళ్లకూరు**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని పోలీసులు అక్రమ కేసులి అరెస్టు చేశారు. నెల్లూరు సెంటర్ జైలు నుండి స్వగ్రామానికి విచ్చేసిన కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి.రామ్ కుమార్ రెడ్డి శనివారం సత్యనారాయణ రెడ్డి నివాసానికి చేరుకొని పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి వైఎస్ఆర్సిపి నేతల పై కక్ష సాధింపు చర్యలకు తెగ పడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వైఖరి పై రాష్ట్రంలో ఇప్పటికే వ్యతిరేకత వచ్చిందని రానున్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని నేదరమల్లి ధీమా వ్యక్తం చేశారు. తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని వదల బెట్టబోయేది లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డితో పాటు పార్టీ అండగా ఉంటుందని ఎవ్వరు ఆందోళన చెందొద్దని భరోసా కల్పించారు...





Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma